టీఎస్ బీపాస్ అమలుపర్చాల్సిందే!

అపార్టుమెంట్ నిర్మాణాల్లో..
- నిబంధనలు తప్పక పాటించాలి
- లేదంటే నిర్వాహకులకు ఇబ్బందులే



నిజామాబాద్‌నాగారం: నగర పాలక సంస్థ పరిధిలో అపార్టుమెంట్ నిర్మాణాల్లో ఖచ్చితంగా నియమ నిబంధనలు పాటించాల్సిందేనని కార్పొరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీఎస్ బీపాస్ చట్టం ప్రకారం తగిన అనుమతులు తీసుకొని, నిర్మాణం తగినవిధంగా చేపట్టాలని సూచిస్తున్నారు. అపార్ట్‌మెంట్ యజమానులు నిర్మాణం విషయంలో దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లో అనుమతి తప్పనిసరి. కానీ ఇష్టారాజ్యాంగా నిర్మాణాలు చేస్తే మున్సిపాలిటీ నుంచి రావాల్సిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతోపాటు ఇటు బిల్డర్‌లకు, అటు ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఇబ్బందులు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ నగరం నలువైపులా విస్తరిస్తోంది. నగరంలో అపార్టుమెంట్ల నిర్మాణం గత 15 ఏళ్ల నుంచే ప్రారంభమైంది. అప్పట్లో నియమ నిబంధనలు పాటించకుండానే పలువురు బిల్డర్లు దర్జాగా నిర్మాణాలు చేపట్టి అమ్మేశారు. ప్రస్తుతం నగరంలోని 60 డివిజన్‌లల్లో సుమారు 150కిపైగా అపార్టుమెంట్‌లకు అనుమతి ఉందని అధికారులు చెబుతున్నారు. అక్కడక్కడ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతునే ఉన్నా, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి.

నిబంధనల ప్రకారం ఏ అపార్టుమెంట్ నిర్మించినా, అందులో ఎలాంటి వ్యాపారాలు చేయరాదు. నిబంధనలు ఉల్లంఘించి పార్కింగ్ కోసం వదిలేసిన ప్రాంతంలో దుకాణాలు, ఇతరత్ర పెట్టుకుంటే చట్టం ప్రకారం నేరం అవుతుంది. కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించాలి.

పకడ్బందీగా అమలు చేస్తున్నాం..

అపార్టుమెంట్ నిర్మాణాల విషయంలో ఖచ్చితంగా టీఎస్ బీపాస్ చట్టం ప్రకారం నియమ, నిబంధనలు పాటించాల్సిందే. ఎవరైనా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడితే మళ్లీ కొనేవారికి, అమ్మేవారికి ఇబ్బందులు ఉంటాయి. నగరంలో 150వరకు అనుమతి పొందిన అపార్టుమెంట్‌లు ఉన్నాయి. ప్రస్తుతం 30వరకు అనుమతి పొంది నిర్మాణంలో ఉన్నాయి. చట్టం వచ్చిన తర్వాతా అందరు నిబంధనలు పాటిస్తున్నారు. పాటించకుంటే చర్యలు ఉంటాయి.

– శ్యామ్, టౌన్ ప్లానింగ్ డీసీపీ, నిజామాబాద్

నిబంధనలు ఇవే..

- అపార్టుమెంట్ నిర్మాణం విషయంలో ఖచ్చితంగా దరఖాస్తుదారుడు అనుమతి పొందిన తర్వాతా మున్సిపాలిటీ ద్వారా అగ్రిమెంట్ చేసుకోవాలి.
- నగర పాలక సంస్థ పరిధిలో అపార్టుమెంట్ నిర్మాణం చేపట్టాలంటే రావడానికి, పోవడానికి 30పీట్ల రోడ్డు ఉండాలి(9మీటర్లు)
- కనీసం 750గజాల్లో ఐదు అంతస్తుల వరకు 15మీటర్ల ఎత్తు వరకు మాత్రమే అపార్టుమెంట్ నిర్మాణం చేపట్టాలి. 500లోపు ఉంటే మూడు ఫ్లోర్లు అంటే 9మీటర్ల ఎత్తు ఉండాలి. అపార్టుమెంట్ నిర్మాణంలో కింది ఫ్లోర్‌లో ఖచ్చితంగా పార్కింగ్ ఉండాల్సిందే.
- మాస్టర్ ప్లాన్ కింద నిబంధనలు ఇళ్లకు మాత్రమే అనుమతి ఉంది.
- భూ వినియోగంలో భూమి సాంద్రత ఏవిధంగా ఉందో ఇంజనీర్‌తో టెస్ట్ చేయించాలి.
- లైసెన్సుడ్ ఇంజనీర్ ద్వారానే అపార్టుమెంట్ నిర్మాణానికి సంబంధించి ప్లాన్ వేయాలి
- సెట్‌బ్యాక్ ఖచ్చితంగా వదలాల్సిందే.
- అపార్టుమెంట్ నిర్మాణానికి సంబంధించి దరఖాస్తు చేసిన 21రోజుల్లో అనుమతి వస్తుంది.
- నిర్మాణానికి సంబంధించి నగరంలోని ఆయా ఏరియా బట్టి మార్కెట్ విలువ, బిల్డింగ్ ఏరియా బట్టి ఫీజులు కట్టి అనుమతి పొందాలి.
- ప్రతి అపార్టుమెంట్ నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ పెట్టుకోవాలి.
- అపార్టుమెంట్ నిర్మాణం తర్వాతా 10శాతం అనగా రెండు బ్లాక్‌లు కచ్చితంగా మున్సిపాలిటీకి తనఖా అంటే మార్టిగేజ్ చేయాలి.
- మళ్లీ రిలీజ్ చేయాలంటే టీఎస్‌బీపాస్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించారో లేదో సంబంధిత అధికార్యలు పర్యవేక్షణ చేస్తారు.
- అపార్టుమెంట్‌లో సుమారు 20 ప్లాట్లు ఉంటే ఇందులో 18 ప్లాట్‌లకు లోన్ వస్తుంది. కేవలం రెండు ప్లాట్‌లకు మాత్రం లోన్‌రాదు. వీటినీ అమ్మరాదు, కొనరాదు.
- అన్ని నియమ నిబంధనలు పాటించిన తర్వాతా మున్సిపాలిటీలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తులు చేసుకోవాలి.
- ఈ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ వస్తేనే మున్సిపాలిటీకి ఇచ్చిన అగ్రిమెంట్‌ను రిలీజ్ చేయడంతో అమ్మడానికి, కొనడానికి అవకాశం ఉంటుంది.
- అపార్టుమెంట్ పార్కింగ్ ప్రాంతాల్లో వ్యాపారం చేయరాదు.

క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు



ఖలీల్‌వాడి: నగరంలోని ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ నివాసంలో ఆయన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు కేశవేణు, ఆకుల లలిత, నరాల రత్నాకర్, రామర్తి గోపి, నరాల నిహార్, రాంభూపాల్, విజయ్ పాల్, గంగాధర్, ధర్పల్లి అశోక్, రామర్తి కిషన్, మొహమ్మద్ ఆఫ్జాల్, పవన్ కుమార్, కార్పొరేటర్ పంచరెడ్డి నర్సుబాయి, మృదుల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

'భారత్ బంద్'ను జయప్రదం చేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): పీఎం మోదీ ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్‌తో శుక్రవారం దేశవ్యాప్తంగా చేపట్టే గ్రామీణ భారత్ బంద్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య కోరారు. మండలంలోని తాడెం గ్రామంలో గురువారం బంద్‌కు సంబంధించిన కరపత్రాలు పంచుతూ, రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భూమయ్య మాట్లాడుతూ.. రైతులపై అక్రమంగా నమోదు చేసిన కేసులు ఎత్తేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే బంద్‌లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నాయకులు రాజేశ్వర్, కంజర్ భూమయ్య, నారాయణ, సుదర్శన్‌రెడ్డి, గాజుల సాయిబాబా, రాజారెడ్డి, మసూద్‌ఖాన్, అశోక్, గణపతి ఉన్నారు.

సమ్మె నోటీసు అందజేత



ఇందల్వాయి: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిబ్బంది సమ్మె నోటీసు అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద నిర్వహించే ఒక రోజు సమ్మెకు సంబంధిచిన నోటీసును అందించినట్లు వారు తెలిపారు. జీపీ కార్మికులు మాదరి గంగారాం, నగేష్, మల్లయ్య, రాజ నర్సింలు ఉన్నారు.

సంఘటితంతోనే హక్కులు సాధించుకోవచ్చు



సుభాష్‌నగర్: అంగన్‌వాడీ ఉద్యోగులందరూ సంఘటితంగా, ధైర్యంగా ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకోవచ్చని ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ సూచించారు. నగరంలోని టీఎన్‌జీవో జిల్లా కార్యాలయంలో గురువారం అంగన్‌వాడీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అలుక కిషన్, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ హాజరై, మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు టీఎన్‌జీవో అండగా ఉంటుందన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఏకవాక్య తీర్మానం చేశారు. అంతకుముందు అంగన్‌వాడీల సమస్యలపై చర్చించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తార, అనురాధ, టీఎన్‌జీవో నాయకులు శ్రీనివాస్, సతీష్, జాఫర్ హుస్సేన్, సంజీవ య్య, జాకీర్ హుస్సేన్, ఉమా కిరణ్, సత్యం ఉన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల కేంద్రంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై గంగాధర్ గురువారం తెలిపారు. ఆరుగురిని శుక్రవారం కోర్టులో హాజరుపరుస్తామన్నారు. మండలంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని, ఎవరైన తాగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై గంగాధర్ హెచ్చరించారు.

పేదలకు కుట్టుమిషిన్ల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఎల్లమ్మగుట్టలో గురువారం హెల్ప్ టు అదర్స్ స్వచ్ఛంద సంస్థ ఆ ధ్వర్యంలో పేద మహిళలకు మూడు కుట్టుమిషిన్లు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి జిల్కర్ విజయానంద్, లావణ్య, గంగాదాస్, రాజశేఖర్, ప్రశాంత్, పోచయ్య పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



సిరికొండలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సిరికొండ/ధర్పల్లి/ఇందల్వాయి/నిజామాబాద్‌అర్బన్/మోపాల్/నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గురువారం గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజనుల తండాల్లోని సేవాలాల్ మహరాజ్ అలయాల్లో ప్రత్యేక భోగ్ బండార్ పూజలు నిర్వహించారు. సేవాలాల్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలు గ్రామాల్లో అన్నదానాలు ఏర్పాటు చేశారు. అనంతరం పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ..సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట ప్రభుత్వం వారం రోజులపాటు నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో సేవాలాల్ మహరాజ్ 108అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వచ్చే సంవత్సరం నాటికి అన్ని జిల్లా కేంద్రాలలో సేవాలాల్ మహరాజ్ భవనాలు ఏర్పాటు చేసి ఆ భవనంలో సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన ప్రజాప్రతినిధులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలన్నారు. గిరిజన విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.



నగరంలోని వినాయక్ నగర్‌లో..



నిజామాబాద్ నగరంలో..





కులాస్‌పూర్ తండాలో భోగ్ బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు.. ధర్పల్లి మండలం ఎస్‌బీ తండాలో..



ఇందల్వాయిలో..

ముగిసిన పారిశుధ్య వారోత్సవాలు





తిర్మన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో మల్లేశ్.. నడిపల్లి జీపీ కార్మికుడిని సత్కరిస్తున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో కొన్ని రోజులుగా నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా గ్రామాల్లో పంచాయతీ కార్మికులు పారిశుధ్య పనులు చేపట్టారు. ముగింపు రోజున జీపీ కార్మికులను ఎంపీడీవో, గ్రామ స్పెషల్ అధికారి మల్లేశ్ అభినందించారు. అనంతరం గ్రామ పంచాతీ అధికారులు, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యదర్శి ప్రియాంక, కార్మికులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి సఫాయి కార్మికులను ఘనంగా సత్కరించారు. మండల పరిషత్ అధికారి, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి నిట్టు కిషన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ రజత్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో గురువారం తెయూ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పంచరెడ్డి చరణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బైండ్ల ప్రశాంత్, రమేష్, అఖిల్, శివ, నరేష్‌పాల్గొన్నారు. అలాగే తెయూ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం ఆధ్వర్యంలోనూ షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అభినయ్, మహేష్, ప్రధాన కార్యదర్శులు సాగర్ నాయక్, అల్లూర్ రాజేందర్, శివకుమార్ ఉన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని బంజారా భవనంలో గురువారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నాయకులు చందర్‌నాయక్, శివాజీ, లస్కర్, గణేష్, సంతోష్‌నాయక్, బాలరాజ్‌నాయక్, రవినాయక్, భూపతినాయక్, రవి, ఎర్రన్న, బావుసింగ్, రాములు, గజన్‌లాల్, భగవాన్, మాన్‌సింగ్ పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకు సన్మానం



జక్రాన్‌పల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన జక్రాన్‌పల్లి ఎంపీడీవో సతీష్‌ను మండల ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, సొసైటీ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, అక్బర్‌ఖాన్, నర్సారెడ్డి, బ్రహ్మానందం పాల్గొన్నారు.

ధర్మభిక్షంగౌడ్‌కు ఘన నివాళి

ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఉద్యమ నాయకుడు, అమరుడు బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. నాయకులు ఓమయ్య, రఘురాం, సఖి సురేష్, హనుమాండ్లు, శీను, ఆనంద్, బాలాజీ ఉన్నారు.

నేటి చిత్రం..

బిల్లులు రాక..



చారిత్రక కట్టడమైన నగరంలోని గంజ్ (గడియారం) టవర్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. గత ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి, టవర్ ముందు ఇరువైపులా ఫౌంటెన్, లైటింగ్ తదితర అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పిలిచారు. కానీ బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు మధ్యలోనే పనులను నిలిపివేశారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

టవర్ వద్ద అర్ధాంతరంగా నిలిచిన ఫౌంటెన్ పనులు

ఆధ్యాత్మికం

వైభవంగా పెద్దమ్మ ఆలయ ఉత్సవాలు



ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామంలో గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. అలాగే నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో వన భోజనాలు చేశారు.

నేటినుంచి ధ్వజస్తంభ ఆవిష్కరణోత్సవం

నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్ట శ్రీ దాస ఆంజనేయ స్వామి ఆలయంలో నేటి నుంచి మూడురోజుల పాటు ధ్వజ స్తంభ ఆవిష్కరణ ఉత్సవాలు కొనసాగనున్నాయి. మూడు రోజుల పాటు ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాలు బ్రహ్మశ్రీ ప్రశాంత్ జ్యోషి సిద్ధాంతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని ఆలయ కమిటి చైర్మన్ పంచరెడ్డి నారాయణ తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమ ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరుకానున్నారని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,000	వెండి (కిలో)	73,500
22 క్యారెట్స్	59,015	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	30
చిక్కుడుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	60	80
పుదీనా	25	50	చిక్కుడుకాయ	50	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఊరు పేరు భైరవకోన (తెలుగు) – 10.50, 1.40, 4.40, 7.35, 10.30
స్క్రీన్-2	మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) – 11.00, 4.45, 7.30, 10.40
స్క్రీన్-3	ఈగల్ (తెలుగు) – 1.30, 4.30,7.30 హనుమాన్ (తెలుగు) – 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఊరు పేరు భైరవకోన (తెలుగు) – 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) – 12.30, ఓయ్ (తెలుగు) – 3.10 హనుమాన్ (హిందీ) – 6.40 ఈగల్ (తెలుగు) – 10.00
స్క్రీన్-3	రాజధాని ఫైల్స్ (తెలుగు) – 1.00 మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) – 4.20,10.05
స్క్రీన్-4	ప్రవీణ్ ఐపీఎస్ (తెలుగు) – 12.40, మేడమ్ వెబ్ (ఇంగ్లిష్) 7.20 తేరి బాతోమే (హిందీ) – 4.10, 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	రాజధాని ఫైల్స్ (తెలుగు)
లలితామహల్	ఈగల్ (తెలుగు)
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)